ప్రజాశక్తి

శుక్రవారం 28 ఏప్రిల్ 2023   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

ఓటుతో బుద్ధి చెప్పండి

- జగన్ డ్రామాలను ప్రజలు తెలుసుకుంటున్నారు
- ఎన్నికలకు ముందు మూడు రాజధానులు అంటే తాటతీసేవారు
- గుండ్లపాలెం సభలో చంద్రబాబు వ్యాఖ్యలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి /మేడికొండూరు

ఎన్నికల ముందు మూడు రాజధానులు అంటే ప్రజలు జగన్ తాట తీసేవారని, గెలిచాక మూడుముక్కల ఆట ఆడారని, రాజధానిపై కుల ముద్రా వేశారని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. అమరావతిని ధ్వంసం చేసిన వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మేడికొండూరు మండలం గండ్లపాలెం గురువారం రాత్రి 9 గంటలకు జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. సంపద సృష్టితో ప్రజలకు మేలు జరుగుతుందని, సంపదను దోచుకునే వారు కాకుండా సృష్టించేవారు నాయకులుగా ఉండాలని అన్నారు. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలిచ్చి మంచి రాజధాని కట్టాలని కోరారని, రాజధాని నిర్మాణం సగం పూర్తవ్వగా మిగతా సగం పూర్తిచేయాల్సిన ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు ఎకరా భూమి రూ.10-20 వేలుంటే ఇప్పుడు రూ.30-40 కోట్లుగా ఉందన్నారు. అమరావతి భూముల్లో కుంభంకోణం అన్నారని, తరువాత కొండను తవ్వి ఎలుకను పట్టారని ఎద్దేవ చేశారు. అసైన్డ్ భూములంటూ ఏవేవో ఆరోపణలు చేశారని, అసైన్డ్ భూములకు కూడా ల్యాండ్ పూలింగ్‌లో డబ్బులిచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదని అన్నారు. రైతు కూలీలకు ఇవ్వాల్సిన పెన్షన్ కూడా ఇవ్వడం లేదన్నారు. తాను కట్టిన సచివాలయంలో కూర్చుని వాటిపై ఆరోపణలు చేస్తున్న ఫేక్ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాజధానిని గ్రాఫిక్స్ అంటున్న మంత్రులు వాటి పైకి ఎక్కి దూకితే తెలుస్తుందని, తద్వారా రాష్ట్రానికి పట్టిన శని విరగడ అవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి ఉద్యమకారులపై పోలీసులుదారుణంగా వ్యవహరించారని, రైతులపై 2 వేల మందిపై 200 కేసులు పెట్టారని, ఎప్పటికైనా న్యాయమే గెలిచి అమరావతి రాజధానిగా నిలుస్తుందని అన్నారు. కృష్ణానది సమీపంలో ఉన్నా ఇసుక దొరకడం లేదని, ఒక ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు, లారీ ఇసుక రూ.75 వేలు చేశారని, ఈ డబ్బంతా తాడేపల్లి కొంపకు పోతుంతుందని దుయ్యబట్టారు. నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. బాబాయి గొడ్డలి వేటు.. కోడికత్తి

▶ 2లో

నరసరావుపేట ప్రచారంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

కుబేరులకు రాయితీలు.. పేదలకు భారాలు..

- ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపి మతోన్మాద విధానాలు
- తిప్పికొట్టేందుకు పోరాటాల్లో ప్రజలంతా కలిసిరావాలి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్
- నేడు సత్తెనపల్లిలో ప్రచారభేరి బహిరంగ సభ
- హాజరుకానున్న రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు

ప్రజాశక్తి - నరసరావుపేట

కుబేరులకు కోట్ల రాయితీలు ఇస్తూ పేదలపై పన్నుల భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరీని గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని చంద్రబాబు నాయుడు కాలనీలో నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం దేశంలో బిజెపి మత చిచ్చు పెడుతోందని, విద్వేషాలు రగిలిస్తున్న మతోన్మాద బిజెపికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, బిజెపి

▶ 2లో

మనసున మనసై నాటికలో ఓ సన్నివేశం

నాటిక చూసి కంట తడి..

- మంత్రముగ్ధులను చేస్తున్న ప్రదర్శనలు
- రెండో రోజుకు వైఎస్సార్ నాటక కళాపరిషత్ నాటిక పోటీలు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన వైఎస్సార్ నాటక కళాపరిషత్ జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు గురువారం రెండోరోజుకు చేరాయి. తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంఘం, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. నటీనటుల ఆహార్యం, అభినయం ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. రెండోరోజు తొలి ప్రదర్శనగా ఏలూరుకు చెందిన హేలాపురి

▶ 2లో

రెజ్లర్లను వేధించిన ఎంపీపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై మోడీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి ప్రశ్నించారు. రెజ్లింగ్ క్రీడాకారులు ఢిల్లీలో చేస్తున్న ఆందోళనకు సంఘీభావంగా గురువారం గుంటూరు శంకర్ విలాస్ సెంటర్లో నిరసన తెలిపారు. నేతాజీ మాట్లాడుతూ క్రీడాకారిణిలను భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరిలో ఆందోళన నిర్వహించిన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీని అమలు చేయలేదని అన్నారు. ఇప్పుడు మైనర్ క్రీడాకారిణిపై మళ్లీ లైంగిక వేధింపులకు పాల్పడిన నేపథ్యంలో అతనిపై చర్యలు తీసుకోవాలని నాలుగు రోజులుగా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు. దేశ రాజధానిలో క్రీడాకారులు ఆందోళన చేస్తుంటే ప్రధాని మోడీకి వినపట్లేదనా అని ప్రశ్నించారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఉదాశీనంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్తి ఐద్వా నగర అధ్యక్షులు జి.రమణ, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సలీం, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, సిఐటియు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

రెజ్లింగ్ క్రీడాకారుల ఆందోళనకు మద్దతు కార్యక్రమం నిర్వహిస్తున్న వివిధ ప్రజాసంఘాల నాయకులు

ఓటుతో బుద్ధి చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

డ్రామా.. పింక్ డైమండ్.. అమరావతిపై డ్రామాలు.. ఇలా అన్ని అంశాలపై డ్రామాలు ఆడి అధికారంలోకి వచ్చిన జగన్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. అప్పుడు ఉన్న అన్నక్యాంటీన్ ఇప్పుడు ఎందుకు లేదని ప్రశ్నించిన చంద్రబాబు.. చంద్రన్న బీమా వస్తుందా? ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. పేదరికాన్ని రూపుమాపడానికే తాను పిపిపిపి అనే ఒక విధానాన్ని ప్రతిపాదించానని, పబ్లిక్, ప్రైవేట్, ప్రజల పార్టనర్‌షిప్‌తో అమరావతి నగరం పూర్తయ్యి ఉంటే రూ.2-5 లక్షల కోట్ల ఆదాయం వచ్చేదన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం వచ్చేదన్నారు. అలాంటి రాజధానిని జగన్ నాశనం చేశాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా వైసిపి ఓడిపోవడం ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపిని బంగాళా ఖాతంలో కలిపేయాలని అన్నారు. జగన్ వైనాట్ కుప్పం అంటున్నాడు.. వైనాట్ కుప్పం కాదు.. ఇప్పుడు చెపుతున్నా వైనాట్ పులివెందుల వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టిడిపి జెండా ఎగురుతుందని ఉద్ఘాటించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

పొన్నూరు వివేకా విజయ భేరి

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో వివేకా జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రా స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించారరని కళాశాల డైరెక్టర్ యు. సుకుమార్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో యస్. నందిని దుర్గా 986 మార్కులతో రాష్ట్రస్థాయిలో మంచి అద్భుత ప్రతిభ కనబరిచిందన్నారు. ఐ. తారక్ 985, ఎ.యామిని 984, బైపీసీ విభాగంలో షేక్.షబ్నం 985 మార్కులతో రాష్ట్రా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారని అన్నారు. ఎ. దీపిక 981, ఎం. స్నేహిత 975మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్ ఇంటర్ ఫలితలలో కే.శ్రీ వైష్ణవి 462 ఎ. దుర్గా స్రవంతి 462 ,వి. శ్రీనిధి 461, జి చిన్మాయి 460, కే. శ్రీహాసిని 460 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు.ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్జి భవాని ప్రసాద్ అకాడమిక్ డీన్ బోసు, సీనియర్ ఫ్యాకల్టీ నాగమల్లేశ్వరరావ, ప్రసాద్, వసంత్ స్కూల్ పర్సన్ ఇంచార్జ్ సుబ్బారావు, పాల్గొని విద్యార్థులను అభినందించారు..

పల్లోటి జూనియర్ కాలేజి ప్రభంజనం

ప్రజాశక్తి -అమరావతి : పల్లోటి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. ఎంపీసీ గ్రూప్‌లోని ఎన్ వసంత లక్ష్మి 987 మార్కులను సాధించి నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు .956 మార్కులతో వైష్ణవి నాగ రమ్యలు సాధించారన్నారు.శర్వాణి తదితరులు బైపీసీ గ్రూపు లో 985 మార్కులు, సీఈసీలో మహర్షి 897 సాధించి పల్లోటిలో ప్రభంజనం సృష్టించారని తెలిపారు. పి.నస్వి 450 మార్కులు, లక్ష్మీనరసింహ 453 అనిత 444 సాధించారని, ఫలితాల్లో 88శాతం విజయాలను సొంతం చేసుకున్నారని అన్నారు. విజేతలో పది మందికి 900 పైగా 400కు పైగా మార్పులు సాధించిన విద్యార్థులను పల్లోటి ఫాదర్ జి. భాస్కర్ ,ఫాదర్ జీవన్, కాలేజీ ప్రిన్సిపాల్ పి. కృష్ణమోహన్‌లు అభినందించారు

బెల్లంకొండలో ప్రచార భేరి నిర్వహిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్

కుబేరులకు రాయితీలు.. పేదలకు భారాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఎస్ఎస్ కూటమి విచ్ఛిన్న రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు రాష్ట్రానికి అనేక హామీలనిచ్చినా అధికారంలోకి వచ్చాక విస్మరించిందని విమర్శించారు. బిజెపి విచ్ఛిన్నకర విధానాలకు వ్యతిరేకంగా సాగే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని ఈ నేపథ్యంలో సత్తెనపల్లిలో శుక్రవారం నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సభకు రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఇతర నాయకులు హాజరవుతారని తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడుతూ దేశంలోని అన్ని రంగాల ప్రజలను మోడీ మోసం చేశారని అన్నారు. కేంద్రం ఆదేశాలతో రాష్ట్రంలోనూ ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం చెత్త పనులు వేసిందని మండిపడ్డారు.సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి, నాయకులు నాగమ్మ భాయ్, సుభాష్ చంద్రబోస్, మస్తాన్‌వలి, హుస్సేన్, సిపిఐ పట్టణ కార్యదర్శి వి.వెంకట్, యు.రంగయ్య, రాజు పాల్గొన్నారు.

బెల్లంకొండ:సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరీలో భాగంగా ఆదివారం క్రోసూరులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు క్రోసూరు, బెల్లంకొండ మండలాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. రవిబాబు మాట్లాడుతూ నిరంతరం దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి ప్రభుత్వం దేశ ప్రజానీకానికి ద్రోహం చేస్తు కార్పొరేట్లకు ఉడిగం చేస్తోందని విమర్శించారు. బిజెపి ద్రోహాన్ని ప్రజలు గుర్తించి ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.హనుమంతరావు, చిన్నం పుల్లారావు, షేక్ ముస్తఫా, సిహెచ్.ఆంజనేయులు, ఎం.సాయి, టి.జగన్నాథం పాల్గొన్నారు.

మోడీ పాలనలో ప్రమాదంలో దేశం

గుంటూరు:మోడీ పాలనలో భారతదేశం ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికపరంగా ప్రమాదంలో పడిందని సిపిఎం, సిపిఐ నాయకులు ఆందోళ వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారభేరిలో భాగంగా గురువారం స్థానిక మంగళగిరి రోడ్డులోని గడ్డిపాడు వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ మోడీ తన ప్రభుత్వాన్ని కాపాడుకోవటానికి దేశ సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని పణంగా పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల్లో లోపాలను విమర్శించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనుధర్మాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లధనం వెలికి తీస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలు అదుపు చేస్తామని ప్రజలకు ఇచ్చిన పలు హామీలు విస్మరించి, ప్రజలపై ఇంకా భారాలు మోపారని మండిపడ్డారు. మోడీని గద్దె దించి, దేశాన్ని కాపాడుకోవటానికి ప్రజలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, అరుణ్‌కుమార్, సిపిఎం నాయకులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, ఎంఎ చిష్టీ, రాధా పాల్గొన్నారు.

విష్ణు జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఎం.లలిత, ఎస్కె. రిజవాన్, డి. తేజశ్రీ, సాయిగణేష్, రమ్య

ప్రజాశక్తి- మంగళగిరి : ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ విష్ణు జూనియర్ కళాశాల విజయకేతనం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ టి మనోజ్ కుమార్ గురువారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎం లలిత 970 మార్కులు, బైపీసీలో ఎస్.కె రిజవాన్ 980 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో డి తేజశ్రీ 455 మార్కులు, బైపీసీలో ఏ సాయి గణేష్ 430 మార్కులు, రమ్య 420 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ వివి ప్రసాద్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు, శ్రీ విష్ణు జూనియర్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఐదుపదులు నాటికలో సన్నివేశం

నాటిక చూసి కంట తడి..

(మొదటి పేజీ తరువాయి)

కల్చరల్ అసోసియేషన్ వారి 'మనసున మనసై' నాటికను ప్రదర్శించారు. చింతల మల్లేశ్వరరావు, పి.కృష్ణహితేష్ రచనలో మహ్మద్ ఖాజావలి దర్శకత్వం వహించారు. బాల్యంలో పిల్లలు పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చేంతవరకూ తల్లిదండ్రులు ఎంతో ప్రేమతో ఎదురు చూస్తారు. కళాశాల చదువుల దశలో పిల్లలు ఎలా ఇల్లు చేరతారోనని బిక్కుబిక్కుంటూ ఎదురుచూస్తారు. ఉద్యోగాలు చేసే దశలో దూరంగా నివసించే సమంయలో కనీసం ఈదఫా పండుగకైనా వస్తారో రారో అని ఎంతో ఆశగా ఎదురు చూస్తారు. కనీసం తలకొరివి పెట్టేందుకైనా వస్తారా అని దీనంగా ఎదురు చూసే తల్లిదండ్రులులు లేకపోలేదు. అలాంటి తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు, మనుమ సంతానంతో ఆడుకోవాలన్న ఆకాంక్షలను చిద్రం చేయవద్దనే సందేశంతో నాటిక ఇతివృత్తం సాగింది. రెండో ప్రదర్శనగా సాగిన అమరావతి ఆర్ట్స్, గుంటూరు వారు 'ఐదుపదులు' నాటికను ప్రదర్శించారు. కావూరి సత్యనారాయణ రచన, దర్శకత్వంలో ప్రదర్శించిన నాటికలో 50 ఏళ్ల వైవాహిక జీవితం గడిపిన వృద్ధ జంట వారి అనుభవాను, వివాహ బంధం పవిత్రతను ప్రతినిత్యం పిల్లలకు గుర్తు చేస్తుంటారు. ఈ తరుణంలో కొడుకు, కోడలు విడాకులు తీసుకునేందుకు సిద్ధపడ్డారన్న విషయాన్ని ఆ వృద్ధ జంట జీర్ణించుకోలేకపోతుంది. ఎట్టి పరిస్థితుల్లోనే విడాకులివ్వొద్దంటూ కోడలికి హితబోధ చేస్తారు. అదే సందర్భంలో వృద్ధ జంట 50వ పెళ్లిరోజు వేడుకలకు సిద్ధపడతారు. తెల్లవారితే వేడుకలు జరగాల్సి ఉండగా వృద్ధుని భార్య మృతి చెందటంతో, ఆమె మృతదేహంతోనే వివాహవేడుకలు నిర్వహించటం ఇతివృత్తంగా సాగిన నాటిక ప్రేక్షకులను కంటతడిపెట్టించింది.సాతులూరుకు చెందిన నడింపల్లి వెంకటసుబ్బరావు మెమోరియల్ బృందం ఎంవై శ్రీదేవి రచనలో, నడింపల్లి వెంకటేశ్వరరావు దర్శకత్వంలో ఆనంద మానందమాయే నాటికను ప్రదర్శించారు. కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యతను చాటిచెప్పిన నాటికలో బీరకాయ పీచు బంధుత్వాని కలిపి భార్యాభర్తల మధ్య, కుటుంబ వ్యవస్థలో చిచ్చుపెట్టే మూడో వ్యక్తికి గుణపాఠం చెప్పటమే ఇతి వృత్తంగా నాటిక సాగింది. నాటికలను నిర్వాహక సంస్థల ప్రతినిధులు ఎం.సత్యనారాయణశెట్టి, ఆరాధ్యుల కన్నా, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు పర్యవేక్షించారు.

కంటెపూడి మహిళలతో చంద్రబాబు ముచ్చటి

షోడా బండి వద్ద షోడా తాగిన ముచ్చట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సత్తెనపల్లి మండలంలోని కంటెపూడి గ్రామంలో దళిత కాలనీలోని పేద మహిళలతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముచ్చటించారు. తాడికొండ నియోజకవర్గంలో పర్యటనకు వెళుతూ గ్రామంలో ఉన్న మహిళలతో వివిధ అంశాలపై మాట్లాడారు. వారి రోజు వారీ ఆదాయం, ప్రభుత్వ పథకాలు, ఇంట్లో ఖర్చులు, కరెంట్ బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల చదువుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళలు పెరిగిన ఖర్చుల గురించి చంద్రబాబుకు వివరించారు. అక్కడే ఉన్న వికలాంగురాలు నాగలక్ష్మి తో చంద్రబాబు మాట్లాడారు. అమె కష్టాలు తెలుసుకుని లక్ష రూపాయల ఆర్థిక సాయం, ట్రై సైకిల్ ఇస్తామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఏం చదువుతున్నారో తెలుసుకున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా చదువు నిలిపివేసిన లావణ్య అనే బాలికతో మాట్లాడారు. లావణ్యను చదవించే బాధ్యత తాను తీసుకుంటానని ఆమె కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. పెరిగిన మద్యం ధరలు తమ ఇళ్లలో ఎలాంటి ఆర్థిక సమస్యలు సష్టిస్తున్నాయి....కరెంట్ బిల్లులు ఎలా భారంగా మారాయి అనేది మహిళలు వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన కారణంగా ఆదాయం సరిపోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం తాను ఏం చెయ్యబోతున్నాను అనే అంశంపై తన ఆలోచనలను చంద్రబాబు వారికి వివరించారు. గ్రామం నుంచి వెళుతూ ఆ పక్కనే ఉన్న షోడా బండి వద్ద చంద్రబాబు షోడా తాగారు. షోడా బాగుంది అంటూ బండి యజమాని అయిన మహిళను అభినందించారు.

పరిహారం చెక్ ఏమయ్యింది అంబటి?

పరిహారంలో వాటా ఇవ్వలేదని మృతుని కుటుంబానికి చెక్ ఇవ్వకుండా మంత్రి అంబటి తొక్కిపట్టిన విషయాన్ని చంద్రబాబు తన ట్విటర్ ద్వారా ప్రస్తావించారు. బాధిత కుటుబంతో సెల్ఫీ దిగి మంత్రి అవినీతిని ప్రస్తావిస్తూ సిఎంకు సెల్ఫీ చాలెంజ్ విసిరారు. సత్తెనపల్లిలో తనను కలిసిన బాధిత తురక గంగమ్మ కుటుంబానికి పార్టీ నుంచి రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిచారు.

కుమార్తెను చదివిస్తానని గంగమ్మ కుటుంబానికి హామీ

రూ.5 లక్షల పరిహారంలో సగం కమిషన్‌గా ఇవ్వలేదని తొక్కిపట్టిన చెక్కును బాధిత కుటుంబానికి ఎప్పుడిస్తారు మంత్రి అంబటి గారూ? ఆ చెక్ ఇప్పుడు ఎక్కడ ఉంది? నిన్న నా సభకు రాకుండా బాధితులు తురక గంగమ్మ, పర్లయ్య కుటుంబాన్ని పోలీసులతో ఎందుకు నిర్బంధించారు? నా సెల్ఫీ ఛాలెంజ్‌కు సమాధానం చెప్పగలరా?అంటూ విమర్శించారు.

బ్రేకరిలో చెల్లచెదురుగా పడి ఉన్న పనిముట్లు

గ్యాస్ సిలిండర్ పేలి ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - నాదెండ్ల

బేకరీలో వంట గ్యాస్ సిలిండర్ పేలి ఐదుగురికి గాయాలైన సంఘటన సాతులూరు గ్రామంలో చందవరం సెంటర్లో చైత్ర బేకరీలో గురువారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో బేకరీలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి సిలిండర్ పేలి పైనున్న రేకులు, పక్కనున్న గోడలు కింద పడిపోయాయి. ఆ ప్రమాదంలో వంట చేస్తున్న ముగ్గురికి బేకరీలో కొనుగోలు చేసేందుకు వచ్చిన ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే వారిని ఆటోలో నరసరావుపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. సంఘటన జరిగిన 108కి సమాచారం ఇచ్చిన ఆలస్యమైనట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో లోనున్న స్వీట్లు చల్లచెదురుగా పడిపోయాయి .

చెత్త వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-నరసరావుపేట

మృతురాలు చిన్నమ్మాయి

చెత్త బండి ఢీకొని వృద్ధురాలు కొమ్ముల చిన్నమ్మాయి (65) మృతి చెందిన సంఘటన మండలంలోని రావిపాడు గ్రామం ఎస్‌కాలనీలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం..ఇంటి ముందుకు వచ్చిన చెత్త సేకరణ వాహనంలో వృద్ధురాలు చెత్త వేస్తుండగా ఆటో డ్రైవర్ గమనించకుండా వాహనాన్ని వెనక్కు రానివ్వడంతో బలంగా ఢీ కొట్టింది. చిన్నమ్మాయి తలకు, కాళుచేతులకు, పొట్ట భాగంలో తీవ్ర గాయాలు అవ్వడంతో వృద్ధురాలు అక్కడిక్కడే మృతి చెందింది. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని డ్రైవర్‌ను శిక్షించాలని మృతురాలి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. డ్రైవర్‌ను ప్రమాదానికి కారణమైన చెత్త బండిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	1,10,068
మిర్చి ఎగుమతి :	1,24,759
మిర్చి నిల్వ :	82,934

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9000 - 22500
నెం.5	13500 - 19000
273	12000 - 19000
341	10000 - 21000
4884	14600 - 16200
సూపర్ -10	11000 - 16000
నాన్ ఎసి	
తేజ	9000 - 23500
బడిగి	10000 - 24000
దేవనూరుడీలక్స్	10000 -20500
తాలుకాయలు	5000 - 13000

విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం

ప్రజాశక్తి - యడ్లపాడు

మంటలు అర్పుతున్న అగ్నిమాక సిబ్బంది

వరిగడ్డితో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు రాసుకుని వరిగడ్డి దగ్ధమైన సంఘటన మండలంలోని ఉన్నవ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన గొట్టం రత్నకుమారి తమ పశువుల నిమిత్తం గురువారం పొన్నూరులో రూ.25 వేలకు వరిగడ్డిని కొనుగోలు చేసింది. ట్రాక్టర్ పై లోడింగ్ చేసుకొని ప్రత్తిపాడు మీదుగా ఉన్నవ గ్రామంలోకి ప్రవేశించగానే స్థానికంగా ఉన్న విద్యుత్ సర్వీస్ వైరు వరిగడ్డికి తగిలి మంటలు చెలరేగాయి. గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌ను ఊరి వెలుపలకు తీసుకొచ్చి ట్రాక్టర్ లిఫ్టు పైకెత్తడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో రూ.25వేలు విలువచేసే వరిగడ్డితో పాటు టాక్టర్ ట్రాలీ, రూ.5వేలు విలువచేసే మోకులు కాలి బూడిద అయిపోయాయి.

ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు లిఫ్టర్ల ఎంపిక

ప్రజాశక్తి- మంగళగిరి

మే ఒకటో తేదీ నుండి ఆరవ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని అలప్పుజ పట్టణంలో ఏసియన్ సబ్ జూనియర్, జూనియర్, మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్ ఎక్యుప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతున్నాయని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి పుల్లేశ్వరరావు గురువారం మంగళగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ పోటీలకు జిల్లా క్రీడాకారులను పాల్గొనుటకు ఎంపిక చేసినట్లుగా తెలిపారు. సబ్ జూనియర్ 74 కేజీల పురుషుల విభాగంలో షేక్ అబ్దుల్ మతిన్, జూనియర్ మహిళా విభాగంలో 54 కేజీల విభాగంలో షేక్ సాదియా ఆల్మాస్, సబ్ జూనియర్ మహిళా విభాగంలో 84 కేజీలు విభాగంలో షేక్ షబీనా, 84 ప్లస్ కేజీ విభాగంలో నాగం జ్ఞాన దివ్య ఎంపికైనట్లుగా తెలిపారు. వీరికి కోచ్లుగా షేక్ సందాని, ఎమ్‌డి కమురుద్దీన్ వ్యవహరిస్తారని తెలిపారు.

అనుమతుల్లేకుండా ఆలయం నిర్మిస్తున్నారని ఫిర్యాదు

ప్రజాశక్తి-తెనాలి

సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినితిపత్రం అందిస్తున్న ఈమని గ్రామస్తులు

గ్రామంలో అనధికారికంగా గుడి నిర్మాణం చేస్తున్నారని, దానిని నిలుపుదల చేయాలని దుగ్గిరాల మండలం ఈమని గ్రామస్తులు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం కొందరు వ్యక్తులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం వుయ్యూరు వారి దేవర రేణుకమ్మ తల్లి పేరిట ఎలాంటి అనుమతుల్లేకుండా ఆలయ నిర్మాణం చేపట్టారన్నారు. గుడి నిర్మాణంపై జిల్లా కలెక్టర్‌కు కూడా పిర్యాదు చేశామన్నారు. అలాగే గ్రామస్తులు కొందరు కోర్టును ఆశ్రయించగా, నిర్మాణం నిలిపివేయాలని కోర్టు ఆదేశించినా బేఖాతరు చేసి నిర్మాణం కొనసాగిస్తున్నారన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం పొందిన సమాచారంలో కూడా గుడి నిర్మాణానికి ఎలాంటి అనుమతుల్లేవన్నారు గ్రామంలో ప్రజాప్రయోజనార్థం ఉన్న స్థలాన్ని ఆక్రమించి, గుడి నిర్మాణం చేపడుతున్నారని, ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారని, తక్షణమే నిర్మాణాన్ని నిలుపు చేయాలని కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, ఏడుకొండలు, గోపి, వేణు, రామారావు పాల్గొన్నారు.

GURAZALA NAGAR PANCHAYAT

E - Procurement Notice

Tender Notice No. 2022-23/JA, Dt.27-04-2023

1.GGMP, DMF Grants & General Funds No. of Works/Value	07 No / Rs. 71.46 lakhs
2.Bid Document Download Starting Date & Time	27-04-2023 at 12:30 P.M
3.Bid Document Download End Date & Time	11-05-2023 at 03:00 P.M
4.Bid Submission Closing Date & Time	11-05-2023 at 04:00 P.M
5.Commercial Bid Opening Date & Time	11-05-2023 at 04:01 P.M

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com
Sd/-A.M.Srinivasa Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA

ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం:354/2022 ఇన్ ఓ.యస్.నెం:182/2022

బిట్వీన్:
కోనేటి రామ కోటేశ్వర రావు ....పిటీషనరు/వాది
మరియు
చిల్లర వెంకట గౌరి దేవి ...రెస్పాండెంటు/ప్రతివాది
టు,
చిల్లర వెంకట గౌరి దేవి, తండ్రి.డి.వి.రామ్ ప్రసాద్, పండరీపురం, గుంటూరు సిటీ & జిల్లా.

పై నెంబరు దావాలోని I.A. No:354/2022 పిటీషనుల రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:04-05-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:04-05-2023

బుర్రా మనోజ్ కుమార్,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 441/2020

బిట్వీన్
Shaik Basha @ Shaik Bashu ...వాది
ఎదిరి
Movva Chaitanya (died) and others
... ప్రతివాదులు

To,
D2 : Movva Sagarika,
W/o Chaitanya (Late)
D3 : Movva Rajeswari, W/o Sankara Rao,
D/o Late Chaitanya
Both are R/o Mulpuru Village, Amarthaluru Mandal, Guntur District.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 3-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: 3-5-2023

దాసరి శ్రీధర్,
వాది తరఫు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 9393697314.

ప్రకటన

నా క్లయింటు అయిన **నలివెల సుధాకరరెడ్డి గారు, S/o.రామ లింగారెడ్డి,** R/o. డోర్ నెం.8-12-బి, పాత బస్టాండు, ఆంధ్రాబ్యాంక్ రోడ్, గుంతకల్, అనంతపూర్ జిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, పాత గుంటూరు, నందివెలుగు రోడ్‌లోని రాజీవ్ గృహకల్పరోడ్ నందలి గుంటూరు గ్రామ డి.నెం.669/బి2 లోగల చ॥గ॥ 8,228 లు లేక 6879-43 చ॥మీ॥ స్థలమును గురించి స్థల యజమానులైన మొగిలిచర్ల పూర్ణాంజనేయులు, మొగిలిచర్ల అశ్విన్‌కుమార్, మొగిలిచర్ల సృజన్‌కుమార్‌లు లావాదేవీలు జరుపుటకు నా క్లయింటుకు ది.24-01-2020వ తేదీన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 10070/2020 ద్వారా అన్ని పవర్స్ సంక్రమింపచేసియున్నారు.

స్థలయజమానులు ద్వారా గానీ, నా క్లయింటు ద్వారా గానీ సదరు స్థలమును గురించి ఏవిధమైన లావాదేవీలు జరుపుటకు ఎవరికి ఎటువంటి అగ్రిమెంట్ లేదని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

కావున ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియచేయునది ఏమనగా పై తెలిపిన డి.నెం.669/బి2 లోగల స్థలమును గురించి నా క్లయింటుతో కాకుండా వేరెవరితోనైనా లావాదేవీలు జరిపిన ఎడల వారు నష్టపోవుటయే కాక నా క్లయింటు తీసుకొను అన్ని చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

ప్రదేశము: గుంటూరు, తేది: 27-04-2023

సి.డి.భగవాన్, న్యాయవాది, 9440214578, 9966158338
ఫ్లాట్ నెం.501, అక్షర రెసిడెన్సీ, 5వ లైను, కాకుమానువారి తోట, గుంటూరు-522002.

బహిరంగ ప్రకటన

మాక్లయింట్ అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి(మం),రామచంద్రాపురం గ్రామము, డోర్ నెం:1-154/1, కాపురస్తుడు లేటు మానికొండ సుబ్బారెడ్డి గారి కుమారుడు శివప్రసాద్ రెడ్డి గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,1) గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥, ఇలాక మంగళగిరి(మం), రామచంద్రాపురం పంచాయతీలో చేరిన రామచంద్రపురం గ్రామము తాలుకా డి.నెం:162రు బాపతు ప్రస్తుతం రెవెన్యూ రికార్డు దాఖల డి.నెం:162-2గా గల య.0-70 శెంట్లున్నూ, డి.నెం:161-A బాపతు ప్రస్తుతం రెవెన్యూ రికార్డు దాఖల డి.నెం:161-ఎ2గా గల య.0-82 శెంట్లున్నూ,వెరశి భూమిపై ఏక ఖండంగా యుండియున్న య.1-52శెంట్లు మెరక భూమిన్ని, 2)గుంటూరు డి., మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ఏరియా, మంగళగిరి సబ్.డి.,యిలాకా మంగళగిరి(మం), రామచంద్రాపురం గ్రామపంచాయతి ఏరియాలోచేరిన రామచంద్రాపురం గ్రామం తాలూకా డి.నెం: 258-2డి బాపతు సబ్ డివిజన్ దాఖలా డి.నెం:258-2డి2 రు గాగల య.0-75శెంట్లు మెరక భూమిన్ని, 3)గుంటూరు డి., మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మంగళగిరి సబ్.డి., యిలాకా మంగళగిరి(మం), రామచంద్రాపురం గ్రామపంచాయతి ఏరియాలో చేరిన రామచంద్రాపురం గ్రామం తాలూకా డి.నెం:161-ఎ బాపతు సబ్ డివిజన్ రెవిన్యూ రికార్డు దాఖలా డి.నెం:161-ఎ2 రు బాపతు య.0-82శెంట్లు మెరక భూమిన్ని,మరియు ఇతర ఆస్తులు(నివేశన స్థలము)ను రామచంద్రపురంగ్రామ కాపురస్తురాలు లేటు మానికొండ సుబ్బారెడ్డిగారి భార్య మానికొండ భారతిగారు ది:06-01-2023న మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో 3వ పుస్తకంలో దస్తావేజు నెం:11/2023గా ఒక వీలునామాను రిజిస్టర్ చేయించియున్నారు.శ్రీమతి మానికొండ భారతి గారు ది:08-01-2023 న అనారోగ్యంతో రామచంద్రాపురం గ్రామంలోనే తన స్వగ్రామమునందు మరణించియున్నారు. ఈ వీలునామానే తన జీవిత కాలపు చిట్టచివరి వీలునామా అయి ఉండి ఉన్నది. ఈ వీలునామాలోని అంశముల ప్రకారం ఈదిగువ మూడు ఐటములు ఆస్తులు మరియు ఇతర ఆస్తులు మాక్లయింటు అయిన మానికొండ శివప్రసాద్ రెడ్డి గారికి సంక్రమించి ఆత దాది స్వాధీన సంపూర్ణ హక్కు భుక్తులలో వుండి ఉన్నది. అట్లు ఉన్న ఆస్తులలో వ్యవసాయ భూములకు సంబంధించి రెవెన్యూ కార్యాలయం వారి నుండి పట్టాదారు పాసుపుస్తకాలు, భూమి యాజమాన్యపు హక్కుపత్రములు మరియు రెవెన్యూ రికార్డులలో మా క్లయింటు అయిన మానికొండ శివ ప్రసాద్ రెడ్డి గారి పేరు నమోదు చేసుకొవలసి ఉన్నది. దానిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు వున్న యెడల ఈ బహిరంగ ప్రకటన వెలువడిన 15రోజుల్లోగా శ్రీయుత తహశీల్దారు వారి కార్యాలయం మంగళగిరి వారికి గానీ,ఈ క్రింద తెలుపబడిన న్యాయవాదులకు గానీ తగిన ఆధారాలతో వ్రాతపూర్వకంగా గానీ వారి యొక్క న్యాయవాదుల ద్వారాగాని తెలియపరచగలరు.లేనిచో ఎలాంటి వివాదములు లేని నిర్వివాద ఆస్తులుగా పరిగణించి తదుపరి చర్యలు నిమిత్తం అనగా పట్టాదారు పాసు పుస్తకాలు, భూమి యాజమాన్య హక్కు పత్రాలు మరియు రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పు కొరకు మాక్లయింటు అర్జీ దాఖలు చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:1వ అయిటము:-గుంటూరు డి॥, మంగళగిరి,తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, మంగళగిరి సబ్.డి॥ యిలాకా, మంగళగిరి(మం), రామచంద్రపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రామచంద్రపురం గ్రామం తాలూకు డి.నెం.162 రు బాపతు ప్రస్తుత రెవిన్యూ రికార్డు దాఖలాగా గల డి.నెం. 162-2 రు గా గల య. 0.70 సెంట్లున్నూ, డి.నెం.161-ఎ రు బాపతు ప్రస్తుత రెవిన్యూ రికార్డు దాఖలాగా గల డి.నెం.161-ఎ2రు గా గల య.0.82 సెంట్లున్నూ, వెరశి భూమిపై ఏకఖండంగా యుండియున్న య. 1.52 సెంట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమికి **హద్దులు.తూర్పు:**ఆళ్ళ రామసుబ్బారెడ్డి గారి భూమి హద్దు,**దక్షిణం:**ఆళ్ళ రామసుబ్బారెడ్డి గారి భూమి హద్దు, **పడమర:** మానికొండ శివప్రసాద్ రెడ్డి గారి భూమి హద్దు,**ఉత్తరం:** సర్కారు డొంక హద్దు.యీహద్దుల మధ్య య.1.52సెంట్లు శేరీ మెరక భూమి, సదరు ఆస్తికి లోగావున్న యావద్విశిష్టములతో సహా.

2వ అయిటము:-గుంటూరు డి॥,మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా,మంగళగిరి సబ్.డి॥ యిలాకా, మంగళగిరి(మం), రామచంద్రపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రామచంద్రపురం గ్రామం తాలూకు డి.నెం.258-2డి రు బాపతు సబ్ డివిజన్ దాఖలా డి.నెం.258-2డి2రుగా గల య.0.75 సెంట్లు స్థిరాస్తి శేరీ మెరకభూమికి **హద్దులు.తూర్పు:** మానికొండ శివప్రసాద్ రెడ్డి గారి భూమి హద్దు, **దక్షిణం:** కుర్రె సంజీవ రెడ్డి గారి భూమి హద్దు,**పడమర:** సర్కారు డొంక హద్దు, **ఉత్తరం:**మానికొండ శివప్రసాద్ రెడ్డి గారి భూమి హద్దు.యీ హద్దుల మధ్య య.0.75 సెంట్లు శేరీ మెరక భూమిన్నీ, సదరు ఆస్తికి లోగావున్న యావద్విశిష్టములతో సహా.

3వ అయిటము:-గుంటూరు డి॥,మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా,మంగళగిరి సబ్.డి॥ యిలాకా, మంగళగిరి(మం),రామచంద్రపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రామచంద్రపురం గ్రామం తాలూకు డి.నెం.161-ఎ రు బాపతు ప్రస్తుత రెవిన్యూ రికార్డు దాఖలా డి.నెం.161-ఎ2 రు బాపతు య.0.82సెంట్లు మింజుమలె శేరీ మెరక భూమికి **హద్దులు. తూర్పు:** మానికొండ శివప్రసాద్ రెడ్డి గారి భూమి హద్దు,**దక్షిణం:** అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి గారి భూమి హద్దు,**పడమర:**బుర్రముక్కు పిచ్చిరెడ్డి, వగైరాల భూమి హద్దు,**ఉత్తరం:**సర్కారు డొంక హద్దు.యీ హద్దుల మధ్య య.0.82 సెంట్లు శేరీ మెరకభూమిన్నీ,సదరు ఆస్తికి లోగావున్న యావద్విశిష్టములతో సహా.

కాశినేడి బాజీగంగాధర రావు, ఆరెగకూటి రామ్మోన్ రెడ్డి,గాదె శృతి, అడ్వకేట్స్,
మంగళగిరి, సెల్: 9390798999,9989870118

భూ సమస్యలపై ఒకటిన బహిరంగ సభ

హాజరుకానున్న మాజీ ఎంపి మధు, వివిధ సంఘాల నాయకులు - జయప్రదం కోసం గ్రామాల్లో బైక్ ర్యాలీ ప్రచారం

బైక్ ర్యాలీలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బాధిత రైతులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గంలో రైతుల సాగులో ఉన్న భూములకు పట్టా హక్కులు కల్పించాలని, భూ సమస్యలన్నీ పరిష్కరించాలని ఒకటో తేదీన పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ తెలిపారు. సభ జయప్రదం కోసం ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీని స్థానిక పండరిపురంలోని ప్రజాసంఘాల కార్యాలయం వద్ద గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోనూ 29 వరకూ ప్రచారం చేస్తామన్నారు. భూసేకరణ చట్టం-2013ను వర్తింపజేయకుండా తీసుకున్న ఎడవల్లి ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను తిరిగివ్వాలని, మురికిపూడి భూముల్లో గ్రానైట్ మైనింగ్ నిమిత్తం తహశీల్దార్ ఇచ్చిన ఎన్‌ఒసిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేస్తున్న అగ్రహారం భూములకు పట్టా హక్కులు కల్పిం చాలన్నారు. గురుజవోలు, నాదెండ్ల, అప్పాపురం, వేలూరు, దింతినంపాడు, గనపవరం తదితర గ్రామాల్లో సుమారు 750 ఎకరాల చెరువు భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్న పేద రైతులకు సత్వరమే పట్టాలివ్వాలన్నారు. వంకాయలపాడులో ఎస్సీలకు ఇచ్చిన 40 ఎకరాల బి ఫామ్ భూములకు, టెక్స్‌టైల్ పార్కు నిర్మాణంలో భాగంగా బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా తీసుకున్న భూములను తిరిగి అప్పగించాలని కోరారు. గోపాలంవారిపాలెం దళితుల అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందని, కొండవీడు, సంఘం గ్రామాల్లో సుమారు 15 ఎకరాలు భూములపైనా సమగ్ర విచారణ చేసి పేదలకు అప్పగించాలని కోరారు. సంగం గ్రామంలో కుష్టు బాధితులకు పంపిణీ నిమిత్తం 60 ఎకరాలకు ప్రభుత్వం పట్టాల మంజూరు చేయగా ఆ భూములు పెత్తందార్ల ఆక్రమణలో ఉన్నాయని, వాటినీ లబ్ధిదార్లకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నిర్వహించే బహిరంగ సభకు రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజఫర్ అహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రోశయ్య, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, సిఐటియు పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు హాజరవుతారని చెప్పారు. భూ హక్కుల పోరాట కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో నాయకులు పి.వెంకటేశ్వర్లు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, కె.హనుమంతరెడ్డి, టి.పెద్దిరాజు, ఎం.విల్సన్, దళిత రైతులు ఎన్.యేసురాజు, జె.ఆదిబాబు, వి.రోశయ్య, పి.కోటేశ్వరరావు, కె.రోశయ్య, కె.శివ, ఎన్.ఎండ్రిన్, టి.దానియేలు, మస్తానయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోట సాయికుమార్ తదితరులు

రెజ్లర్ల అసోసియేషన్ అధ్యక్షుణ్ణి అరెస్టు చేయాలి : ఎఫ్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - నరసరావుపేట

మహిళ రెజ్లర్ల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని, ఆయన్ను ఎంపీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా అధ్యక్షులు కోట సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. రెజ్లింగ్‌లో పతకాలు సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహిళా రెజ్లర్లపై రెజ్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు, ఎంపి అయిన బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌పై ప్రవర్తన సిగ్గుచేటన్నారు. దీనిపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడ్రోజులుగా రెజ్లర్లు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోపోవడం దారుణమన్నారు. ఆందోళనకు తామూ పూర్తి మద్దతు తెలుపుతున్నామని, అందరూ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అజయ్ హర్ష శ్రీహరి, ఎస్ఎఫ్ఐ నాయకులు అనంత్, రాము పాల్గొన్నారు.

30న ప్రభుత్వ ఉద్యోగుల చలో రాజమండ్రి

ప్రజాశక్తి - నరసరావుపేట

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 30న చలో రాజమండ్రికి పిలుపునిచ్చినట్లు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి, కార్యదర్శి ఎన్.రవి తెలిపారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం వద్ద గురువారం చినరామిరెడ్డి మాట్లాడుతూ రాజమండ్రి ఆనం కళాక్షేత్రంలో నిర్వహించే మహాసభకు ఉద్యగులు తరలిరావాలన్నారు. పిఆర్‌సి 2022 ఏరియర్స్, డిఎ బకాయిలు, సంపాదిత సెలవు మంజూరు, 1వ తేదీనే జీతాలు చెల్లింపు తదితర డిమాండ్లపై మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఎస్టీ కాలనీ పాఠశాలలో ఉత్తీర్ణత పత్రాలు ప్రదానం

ప్రజాశక్తి - దాచేపల్లి

మండల కేంద్రమైన దాచేపల్లి ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలను గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, ఖర్చు ఏమీ లేకుండా నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. హెచ్ఎం కోసూరి రవికుమార్, ఉపాధ్యాయులు ఎం.సుష్మ, డి.రాఘవేణి, ఎన్.జీవిత, షేక్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న జి.బాలకృష్ణ

బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడదాం..

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రచార భేరిని మండల కేంద్రమైన ముప్పాళ్లలో గురువారం నిర్వహించారు. ఆటో ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి పాలనను ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. ప్రజల మధ్య మత చిచ్చు పెడుతున్న మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు టి.అమరలింగేశ్వరరావు, పి.సైదా ఖాన్, నాగమల్లేశ్వరరావు, జి.జాలయ్య, కె.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, ఎన్.సాంబశివరావు, కె.ప్రభాకర్ పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గిడుగు రుద్రరాజు

దేశాన్ని అవమానాలకు గురిచేస్తున్న మోడీ

గాంధీ విగ్రహావిష్కరణలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గాంధీ ఇజం, అంబేద్కరిజం కలయికే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెసు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్నీ ఆయన గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్క చంద్రపాల్ అధ్యక్షతన జరిగిన సభలో రుద్రరాజు మాట్లాడుతూ గాంధీ ప్రవచించిన సత్యం, అహింస, సత్యాగ్రహమనే సిద్ధాంతాలు ప్రపంచ దృష్టినే ఆకర్షించాయన్నారు. భారతదేశ ఖ్యాతిని గాంధీ ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తే అదే రాష్ట్రం నుండి వచ్చిన మోడీ తీవ్ర అవమానాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, పిసిసి అధికార ప్రతినిధి రాధాకృష్ణ, నాయకులు ఎస్.శంకర్, ఎలమందరెడ్డి, జానీ ఖాజావలి, జి.గోపి, యు.అనిల్, డి.జ్ఞానరాజ్ పాల్, ఎం.వేదాద్రి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో రాణించిన మాచర్ల విద్యార్థులు

ప్రజాశక్తి - మాచర్ల

ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చూపారు. పల్నాడు, ప్రతిభ జూనియర్ కాలేజి విద్యార్థి ఇమ్మడిశెట్టి ఎంవి నరసింహరావు, నర్సరావుపేటలో చదువుతున్న మాచర్లకు చెందిన తుమ్మేపల్లి రేషిణి అహ్లాలు ఎంపిసిలో 985/1000 సాధించారు. మాచర్ల పట్టణంలో గతంలో ఇంత స్కోర్ ఎప్పుడు సాధించలేదని ప్రిన్సిపాల్ ఎన్.శివ భాస్కర్ అన్నారు. కొమెర అభినయ్ 982 మార్కులతో ద్వితీయ స్థానం, ఎ.పూజిత 981 మార్కులతో తృతీయ స్థానం పొందారు. బైపిసిలో షేక్ రుబీనా 966 మార్కులు సాధించి పట్టణ ప్రథమ స్థానంలో నిలవగా వైఎన్‌డి ప్రసన్న 956 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని కాలేజి చైర్మన్ ఎం.లక్ష్మీనారాయణ, సెక్రటరీ పి.నాగూర్‌వలి, ప్రిన్సిపాల్ శివభాస్కర్, వెంకటనారాయణలు అభినం దించారు. క్రిష్ణవేణి జూనియర్ కాలేజికి చెందిన ఎస్‌కె ఖాశింబాషా ఎంపిసిలో 979, బిఎన్‌వి భార్గవ్ బైపిసిలో 949 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ వెంకటరామయ్య తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బైపిసిలో డి.శ్రీహర్షిత 945, ఎంపిసిలో షేక్ సోని 936 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జి.బుల్లయ్య తెలిపారు.

విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్న పల్నాడు, కృష్ణవేణి కాలేజీల యాజమాన్యాలు...
ఉత్తమ మార్కులు సాధించిన రేషిణి, ఎంవి నరసింహారావు (ఇన్‌సెట్)

సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజి

ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలివ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులకు ఏప్రిల్ 27వ తేదీ వచ్చినా ఇప్పటికీ మార్చినెల జీతం ఇవ్వకపోటం అత్యంత దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి అన్నారు. గురువారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖునే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవటంతో పాటు, ప్రభుత్వ కార్యచరణను ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు రాకపోవటం వల్ల, వివిధ అవసరాలకు లోన్లు తీసుకున్న వారు, సకాలంలో ఇఎంఐలు చెల్లించలేకపోతున్నారని, డిఫాల్టర్లుగా మారుతున్నారన్నారు.బ్యాంకుల నుండి పెనాల్టీలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చిన్న చిన్న ఉద్యోగులు నెల రోజులు పాటు జీతం కోసం ఎదురు చూడటం మరింత ఇబ్బందికరంగా మారిందన్నారు. కావున ప్రభుత్వం ప్రతినెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ , జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు పాల్గొన్నారు.

సిఎం హామీ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సిఎం జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సిఎం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల వినతి మేరకు హామీ ఇచ్చిన అభివృద్ధి పనుల పరోగతి, జిల్లా ప్రజాప్రతినిధులతో సిఎం అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షలో మంజూరు చేసిన అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి అధికారులతో గురువారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. పెదనందిపాడులో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, పెదనందిపాడు ప్రదాన రహదారి, ప్రత్తిపాడులోని ప్రధాన రహదారి పనుల విస్తరణ, అభివృద్ధి పనులు ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెదనందిపాడులో పీహెచ్‌సి నిర్మాణానికి, క్రీడా వికాస కేంద్రానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున పర్యవేక్షణ ఏజెన్సీ అయిన ఆర్అండ్‌బీ అధికారులు మే1 నాటికి టెండర్ల ప్రక్రియ ప్రారంభించి నిర్మాణ పనులకు చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరులో యూజీడీ పెండింగ్ పనులు పూర్తి చేయటానికి సిఎం అనుమతి మంజూరు చేసిన సంబంధిత ఏజెన్సీ ద్వారా పనులు త్వరితగతిన ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

శంకర్ విలాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు అర్అండ్‌బి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరులో ముస్లిం కమ్యూనిటీ హాలు, తెనాలిలో క్రిస్టియన్ స్మశాన వాటికల ఏర్పాటుకు భూసేకరణపై సమీక్షించారు. షాధీఖానా నిర్మాణానికి బుర్రిపాలెంలో గుర్తించిన భూములను సేకరించే ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కొల్లిపరలో మినీ వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణానికి గుర్తించిన భూములను పరిశీలించి యార్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ భవనం నిర్మాణానికి గుర్తించిన దేవదాయశాఖ భూములు లీజు పద్దతిలో కేటాయింపుపై ఎంటీఎంసీ, దేవాదాయశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. తాడికొండ మండలంలో మంజూరు చేసిన బ్రిడ్జిల నిర్మాణానికి, రాజధాని ప్రాంతంలో రహదారులు మరమ్మత్తుకు చర్యలు తీసుకోవాలన్నారు. పొన్నూరులో ఆటోనగర్ ఏర్పాటుకు, తెనాలిలో దాల్ మిల్ క్లస్టర్, మంగళగిరిలో చేనేత క్లస్టర్ ఏర్పాటుకు ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- ఫిరంగిపురం

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సిఐటియు సమావేశం సిహెచ్ రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం సాధించుకునేందుకు కార్మిక వర్గం ఎన్నో బలిదానాలు చేసిందని, అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన ఉద్యమాలలో, రక్తతర్పణాలతో ఎర్రజెండా ఆవిర్భవించిందని, ఎనిమిది గంటల పని దినం సాధించుకున్నారని తెలియజేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 లేబర్ చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, కార్పొరేట్ పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చి 4 లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం తీసుకురావడాన్ని కార్మిక వర్గం అంతా తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. సమ్మె చేసే హక్కు, సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు, వంటి అనేక చట్టాలు కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా సాధించుకున్నవని, కార్మిక చట్టాలను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్వలి మాట్లాడుతూ కార్మికుల హక్కుల దినంగా మేడే ని దీక్షా దినంగా

కార్మికులందరూ పాటించాలని కోరారు. మండలంలో గ్రామపంచాయతీ వర్కర్ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడి విజయం సాధించినటు వంటి సంఘం సిఐటియు అన్నారు. అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి రానున్నటువంటి కాలంలో ప్రైవేటీకరణ మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నాడు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్న స్ఫూర్తితో నేడు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత వంటి డిమాండ్ల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. మేడే స్ఫూర్తిని గ్రామ గ్రామాన తెలియజేసేందుకు పతాకావిష్కరణలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, శ్రావణ్, బాలయ్య, రాజు, వెంకటేష్, శ్రీనివాసరావు ,సుబ్బారావు, కరుణమ్మ ,అనసూయ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్ తదితరులు

కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం రేవేంద్రపాడు శృంగారపురం, పెదపాలెం, పేరుకలపూడి, మోరంపూడి గ్రామాల్లో పర్యటించి రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలు కావడం లేదని జొన్న రూ. 2900 లుధర ఉంటే రూ.2200 లకి అమ్ముకుంటున్నారని మొక్కజొన్న రూ.1960లు ఉండగా కేవలం రూ 1700 - 1650 లకి అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జొన్నా శివశంకర్ మాట్లాడుతు ప్రభుత్వం చెప్పేమాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని, ఆచరణలో అమలు కావడం లేదన్నారు. పంటల మద్దతు ధర కోసం రూ.3వేల కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అమలు చేయడం లేదని విమర్శించారు. పసుపు ధర రూ 6850 లు ప్రభుత్వ కొనుగోలు చేస్తామని చెప్పిన మాటలు అమలు జరగలేదని, పంటల మద్దతు ధరను చట్టబద్ధత చేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా నాయకులు వి.సాంబశివరావు మాట్లాడుతూ మే 3వ తేదీన పసుపు రైతుల రాష్ట్ర సదస్సు దుగ్గిరాలలోని టర్మరిక్ మర్చెంట్ అసోసియేషన్ హాలులో జరుగుతుందని, పసుపు పంట సాగు చేసిన రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, రైతులు తాడిబోయిన ఫణీకుమార్ కానసాని వెంకటేశ్వరరావు అయిలా నరసింహారావు గోగం తిరుపతయ్య పసుపులేటి సాంబశివరావు యలవర్తి శీతారామయ్య పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో నిర్మల జూనియర్ కాలేజి విజయకేతనం

ప్రజాశక్తి -మంగళగిరి

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని నిర్మల జూనియర్ కాలేజీ విజయకేతనం ఎగరేసినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ వివి ప్రసాద్ గురువారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో ఎం జాహ్నవి 985 మార్కులు, కే విజయ కుమారి 972, ఏ గాయత్రి 964, కె శ్రీ చరిత 962, ఎం చైతన్య 960మార్కులు సాధించినట్లుగా తెలిపారు. బైపీసీలో శ్రీలత 977, ఎస్.కె అస్మా బాటుల్ 976, ఎంఇసిలో పి నదియా ఖాన్ 955, సీఈసీలో ఎస్.కె కరీమున్నీసా 953, ఎం మహిమంత్ 951 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో ఐశ్వర్య లక్ష్మి 451, బైపీసీలో ఏ గాయత్రి 424, సీఈసీ లో 462 మార్కులు జ్ఞాన శ్రేయ సాధించినట్లుగా తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 950 పైగా మార్కులు సాధించిన వారు 14 మంది, బైపీసీలో 950 పైగా మార్కులు సాధించిన వారు ఏడుగురు ఉన్నారని తెలిపారు. సీనియర్ ఇంటర్లో 92 శాతం, జూనియర్ ఇంటర్లో 89శాతం ఫలితాలు సాధించినట్లుగా తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను నిర్మల జూనియర్ కళాశాల ఆవరణలో అభినందించినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులు సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా తీర్చిదిద్ది రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించడం జరిగిందని అన్నారు. అభినందన సభలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు, కళాశాల ఏవో జ్యోతి పాల్, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం పాల్గొన్నట్లుగా తెలిపారు.

వి.జె జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - మంగళగిరి

ఇంటర్ ఫలితాలలో మంగళగిరి పట్టణంలోని వి.జె జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించినట్లుగా కళాశాల డైరెక్టర్ పి రాజశేఖర్ గురువారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా మండలి బుధవారం ప్రకటించిన ఫలితాలలో ఎంపీసీ విభాగంలో తాటి ప్రవల్లిక 986 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. సీనియర్ ఎంపిసిలో ఆకురాతి శైలి 984, పయ్యావుల సుమాలిక 980, సీనియర్ బైపీసీలో కాట్రు ఏకలవ్య శ్రీ 964, ఉప్పాల భవ్యశ్రీ 918, గౌరినేని జ్యోతిశ్రీ 913, సీనియర్ ఎంఇసిలో షేక్ నబీషా బేగం 960, శరందాసు హేమ ప్రియ 959,తిరుమల శెట్టి మౌనిక 947, సీనియర్ సిఇసిలో పెయ్యల శ్యామల 947, నల్ల గొర్ల అమర్నాథ్ 943, మహంకాళి భాను 920, జూనియర్ ఎంపీసీ విభాగంలో గుంటి మోహన్ సాయి బాలాజీ 460, రామనాథం తిరుమల శేష సాయి 457, పోతర్లంక డింపుల్ శ్రీవిద్య 457, గంజి గౌమిక 456, జూనియర్ బైపీసీ విభాగం నందు షేక్ హుస్నా హమీద 421, జూనియర్ ఎంఇసి విభాగములో ఆకుల జశ్విత 482, జూనియర్ సీఈసీ విభాగంలో పాతి నేహశ్రీ 433 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఆవ్వారు సత్యనారాయణ తెలిపారు. కార్పొరేట్ కళాశాలల కంటే మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను, కళాశాల అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాంద్‌బాషా

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన రాజకీయ హామీలు ఏమయ్యాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా ప్రశ్నించారు. గురువారం సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక నగరంపాలెంలోని కార్యాలయంలో నిర్వహించారు. చాంద్‌బాషా మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలు ఇంత వరకూ అమలుకు నోచుకోలేదన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చేయలేదని, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరిస్తామని చేయలేదన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డి.ఎ.బకాయిలను చెల్లిస్తామని చెల్లించలేదన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు రావాల్సిన 11వ పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించి 2023 జులై 1 నుండి ఉద్యోగులకు రావాల్సిన 12వ పిఆర్‌సిపై ఉద్యోగ సంఘాలతో ఇప్పటి నుంచే చర్చలు ప్రారంభించాలని కోరారు. సమావేశంలో జిల్లా సెక్రెటరీ శివారెడ్డి, ఉపాధ్యక్షులు మహేష్‌బాబు, సిటీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వజ్జా పెదరత్తయ్య, మంగా శ్రీనివాస్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పాఠశాలల్లో సామాజిక తనిఖీపై పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులకు పాఠశాలలో గురువారం శిక్షణిచ్చారు. కమిటీ చైర్మన్ ఎం.సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అమ్మఒడి కింద ఆర్థిక సాయం, జగనన్న విద్యా కానుక పథకం కింద ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, జగనన్న గోరుముద్ద పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. వీటితోపాటు పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య పరీక్షలు నిర్వహించి ఐరెన్ టాబ్లెట్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో అన్ని వసతులూ సమకూరుస్తున్నామని, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని వివరించారు. అనంతరం సామాజిక తనిఖీపై హెచ్ఎం కె.సుధ వివరించారు. వేసవి సెలవుల్లో 'వుయ్ లవ్ రీడింగ్' కార్యక్రమంలో విద్యార్థులందరూ భాగస్వామ్యం కావాలని, పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా పేరెంట్స్ కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందించారు. ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎ.నీలిమ, టి.కుమారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. సుబ్బయ్యతోట యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌విఎస్ సివిఎస్ హైస్కూల్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు రెండ్రోజులుగా నిర్వహిస్తున్నారు. 35 జట్లు పాల్గొంటుండగా 12 రోజులపాటు జరిగే టోర్నీ నిర్వహణకు సహకరింస్తున్న జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదాను నిర్వాహకులు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా జాన్‌సైదా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని చెప్పారు. క్రీడలు ఐక్యతను పెంచుతాయన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.నాగేశ్వరరావు, ఎం.శ్రీను, ఎం.పూర్ణ, గని పాల్గొన్నారు.

కిరాణా మర్చంట్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - మాచర్ల

కిరాణా మర్చంట్ సేవలు అభినందనీయమని డిప్యూటి తహశీల్దార్ మురళి అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలో కిరాణా మర్చంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. వేసవిలో వివిధ ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు హర్షణీయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు డి.శేషు, డి.పుల్లారావు, సిహెచ్.వెంకటేష్, సిహెచ్.గణేష్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మే చివరి నాటికి నాడు-నేడు పనులు పూర్తవ్వాలి

పాఠశాలల్లో అభివృద్ధి పనులపై సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశం

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులను మే నెలాఖరుకు పూర్తిచేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. మండల అధికారులు, హెచ్ఎంలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందితో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం సమీక్షించారు. గతవారంలో పురోగతిపై వివరాలడిగారు. రానున్న 5 వారాల్లో పనులను ప్రణాళికాబద్ధంగా చేయాలని, మండల అధికారులు రోజువారీగా సమీక్షించుకోవాలని, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు, వంట గదులు, అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రహరీ, పెద్ద, చిన్న మరమ్మతులను సకాలంలో పూర్తి చేసి పాఠశాలల పున ప్రారంభోత్సవ నాటికి సిద్ధమయ్యేలా చూడాలన్నారు. సిమెంటు, ఇసుక కొరత ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని, అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పూర్తయిన మరుగుదొడ్లు అదనపు భవనాలకు విద్యుత్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు 120 పాఠశాలల్లో నైట్ వాచ్‌మెన్ల నియామకం పూర్తయ్యిందని, మిగతా పాఠశాలల్లో త్వరలోనే నియమించాలని ఆదేశించారు. నియామకంలో ప్రభుత్వ నిబంధన మేరకు మధ్యాహ్న భోజన నిర్వాహకుల భర్తకు ప్రాధాన్యం ఇవ్వాలని, అనంతరం మాజీ సైనికులకు ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. ఈ విధంగా అవకాశం లేకుంటే పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నియామకం చేపట్టాలన్నారు. సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్, సర్వ శిక్ష అభియాన్ అధికారి విజయకుమార్, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ అరుణ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖాధికారులు పాల్గొన్నారు.

సరోగసి చట్టంపై సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సరోగసిలో నిబంధనలు మీరితే చర్యలు

డిస్ట్రిక్ట్ అప్రాప్రియేట్ అథారిటీ ఫర్ అసిస్టెంట్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ/సరోగసీ ఆక్ట్ 2021 తొలి సమావేశం జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం జరిగింది. సరోగసి యాక్ట్-2021 కింద నమోదు చేసుకున్న నరసరావుపేటలోని శ్రేయ హాస్పిటల్ అండ్ ఐవిఎఫ్ సెంటర్, వరలక్ష్మి ఫెర్టిలిటీ అండ్ మెటర్నరీ హాస్పిటల్ చిలకలూరిపేటను పరిశీలించి అనుమతులు జారీ చేశారు. అనుమతులు పొందిన హాస్పిటల్స్ యాజమాన్యం సరోగసి యాక్ట్ నిబంధనలకు లోబడి పని చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి, డాక్టర్ కె.త్రివేణి, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భగీరథ జయంతి సందర్భంగా నివాళి

మహర్షి భగీరథ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టరేట్‌లోని డాక్టర్. బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగీరథ చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఓబుల నాయుడు, వెనుకబడిన తరగతుల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం

గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థినులకు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థినులు

వెనుక బడిన వర్గాల బాలికల విద్యకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక తపాలా శాఖ కార్యాలయం సమీపంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు గోపిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా బోధన తీరు, అందిస్తున్న ఆహారం తదితర అంశాలపై చిన్నారులను ఎమ్మెల్యే నేరుగా అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ తీరు పట్ల ప్రిన్సిపాల్ కుమారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు ఏమైనా అవసరం అయితే తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. గోపిరెడ్డి ఛారిటీస్ ద్వారా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు గుర్తు చేశారు. అదనపు తరగతి గదులు, బల్లలు, ఆడిటోరియం, రేకుల షెడ్డు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ట్రస్ట్ ద్వారా చేయూతనిచ్చాన్నారు. అనంతరం 4వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న 180 మంది విద్యార్థులకు వేసవి శిక్షణ కోసం ఇంగ్లీష్, హిందీ, తెలుగు, హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పౌడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, సుబ్బారెడ్డి, సదాశివరెడ్డి, ఇఎం స్వామి మాస్టర్, విష్ణు, ప్రవళిక సత్యం పాల్గొన్నారు.

ఆల్పాహారం అందిస్తున్న యూనియన్ నాయకులు

కరోనా బాధిత జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలి

మస్తాన్‌రావు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తూ వైరస్ బారినపడి మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వినుకొండ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. వినుకొండ జర్నలిస్టు ఉప్పు మస్తాన్‌రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. మస్తాన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్పాహారం అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఉమ్మడి గుంటూరు జిల్లాలోనూ అనేకమంది జర్నలిస్టులు కరోనా బారిన పడి మృతి చెందారని చెప్పారు. కరోనా సోకిన జర్నలిస్టులకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేస్తానని, కరోనాతో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. మృతుల కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వాలు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో వై.ఆజాద్, బి.బ్రహ్మం, మల్లికార్జునరావు, సైదారావు, ఫిరోజ్, జి.కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు, మర్రెడ్డి బాబు పాల్గొన్నారు.

వీధుల నిండా కుక్కల మంద

ప్రజాశక్తి - నూజెండ్ల

మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలను కుక్కల బెడద పీడిస్తోంది. పువ్వాడ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపాలెంలో వీధివీధికీ కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపుగా ఉన్న కుక్కలను తరిమికొట్టాలన్నా స్థానికులు భయపడుతున్నారు. రాత్రిపూట బయటికి రావాలంటే జంకుతున్నారు. కుక్కల బెడదపై పంచాయతీకి పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు.

పొందుగలలో ఈద్గాకు శంకుస్థాపన

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని పొందుగుల వద్ద ఈద్గాకు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.రమేష్‌రెడ్డి, ఎంపిపి కె.జయశ్రీ బ్రహ్మానాయుడు, మాజీ మండల కన్వీనర్ జాకీర్ హుస్సేన్ గురువారం శంకుస్థాపన చేశారు. రామాపురం ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, గురజాల నగర పంచాయతీ చైర్మన్ వీరారెడ్డి, సర్పంచ్ బుడేషా, ఇమామ్‌వలి, తండా రసూల్, డీలర్ బడేసా పాల్గొన్నారు.

జగనన్న గృహ హక్కు రిజిస్ట్రేషన్లపై సందేహాలెన్నో..

- హక్కు పత్రాలు రాకముందే చేతులు మారుతున్న స్థలాలు
- ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అన్నట్లుగా మారిన వైనం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిన జగనన్న గృహ హక్కు పథకం రిజిస్ట్రేషన్ పత్రాలపై లబ్ధిదారులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కింద వన్‌టైమ్ సెటిల్‌మెంట్ రూ.15 వేలు చెల్లిస్తే స్థానిక సచివాలయంలో (రిజిస్ట్రార్ కార్యాలయం) స్టాంపు వేసి ఆరు పేజీలు గల పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రచారం నిర్వహించింది. తాడేపల్లి పట్టణంలో 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం 15 వేల నుంచి 18 వేల రూపాయలు లోను అందించారు. ఇందుకోసం లబ్ధిదారుడు అంతకుముందు ప్రభుత్వం ఇచ్చిన పట్టా, రిజిస్ట్రేషన్ భూమి అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉమ్మడి రాష్ట్రంలో ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌లో తనఖా పెట్టుకుంది. మండలంలో అయితే స్థానిక హౌసింగ్ ఎఇ కార్యాలయంలో లబ్ధిదారులందరి పట్టాతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు కూడా వారి వద్దే ఉంచుకున్నారు. అప్పటి నుంచి మూడు, నాలుగు ప్రభుత్వాలు మారినా ఎప్పటికప్పుడు ఇళ్ల లోన్ల మీద డబ్బు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌పేరుతో రూ.15 వేలు చెల్లిస్తే జగనన్న గృహహక్కు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తామని చెప్పారు. తాడేపల్లిలో వేల సంఖ్యలో లోన్లు తీసుకున్న లబ్ధిదారులు ఉన్నారు. బుధవారం తాడేపల్లి అంజిరెడ్డి కాలనీలో సుమారు వంద మందికి జగనన్న సంపూర్ణ గృహహక్కు పత్రాలు అందజేశారు. ఆరు పేజీలు గల ఈ పత్రాల్లో నాలుగు పేజీల మీద సిఎం జగన్, మాజీ సిఎం రాజశేఖరరెడ్డి ఫొటోలు ఉన్నాయి. మొదటి పేజీ మాత్రం పది రూపాయల స్టాంప్ మీద గతంలో లబ్ధిదారులు లోను తీసుకున్న విషయాన్ని ప్రస్తావించడంతో పాటు రూ.15 వేలు మొత్తం చెల్లించినందుకు మీకు జగనన్న గృహ హక్కు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్నట్లు (కొన్ని సెక్షన్లకు లోబడి) అందులో ఉంది. తాడేపల్లి కొత్తూరు సచివాలయంలో అందజేసిన గృహ హక్కు పత్రాలు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆమోదిస్తుందా .. గతంలో ప్రభుత్వం దగ్గర తాకట్టు పెట్టిన లబ్ధిదారుల పట్టా తిరిగి వారికి ఇవ్వలేదు. అన్నింటికీ ఇదే మంత్రం అయినట్లు ఇప్పుడిస్తున్న సంపూర్ణ గృహహక్కు పత్రాలు (సచివాలయం) ఇచ్చి బ్యాంకు లోన్లు తెచ్చుకోవచ్చని అందులో పేర్కొన్నారు. ఏడాది క్రితం తయారు చేసిన సంపూర్ణ గృహహక్కు పత్రాలు ఇప్పుడే ఎందుకు ఇస్తున్నారనేది పలువురిని వేధిస్తోంది. అది కూడా రూ.15 వేలు చెల్లించిన వారికి మాత్రమే, కొంత మందికి మాత్రమే ఇవ్వడం పలు సందేహాలకు తావిస్తోంది. ఈ హక్కు పత్రాలు రాకముందే ఇప్పటికే ఈ స్థలం పదుల సంఖ్యలో చేతులు మారాయి. క్రయవిక్రయాలు జరిగాయి. ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకపోయినా వంద రూపాయల స్టాంప్ మీద అనేక మంది లావాదేవీలు నిర్వహించారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చింది కూడా అంతకుమించి ఏమీ కానరావడంలేదు. సహజంగా ఒకసారి యజమానికి హక్కు పత్రం అందజేసిన తరువాత ఆయన హక్కుదారుడు అవుతాడు తప్ప మరొకరు అవ్వరు కదా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టా ఇచ్చి ఉంటే లింకు డాక్యుమెంట్‌గా ఉపయోపడేదని చెబుతున్నారు. ఏదీ లేకుండా జగనన్న సంపూర్ణ గృహహక్కు పేరుతో తాడేపల్లి అంజిరెడ్డి కాలనీలో లబ్ధిదారులకు ఇచ్చిన పత్రాలు కొత్తూరు సచివాలయం కేంద్రంగా స్టాంప్ వేసి ఇవ్వడం ఎన్నికల్లో లబ్ధి పొందడానికేనా? ఈ హక్కు పత్రాలను ప్రభుత్వం నిబంధనలకు లోబడి నాలుగైదు సెక్షన్లు పొందుపరచడం లబ్ధిదారులకు పలు సందేహాలకు తావిస్తోంది.

బావికి మరమ్మతులు

ప్రజాశక్తి-ఫిరంగిపురం:మండలంలోని పొనుగుపాడు రజక కాలనీలో గత మూడేళ్లుగా మరమ్మతులకు నోచుకోని బావి నిర్మాణానికి గురువారం మరమ్మతులు నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ రజక కాలనీవాసులు బావి సమస్యను ఆయన దృష్టికి తీసుకు రాగ తన సొంత నిధులను వెచ్చించి అడిగిన వెంటనే 24 గంటల్లో మరమ్మతుల పనులను చేపట్టారు. దీంతో గ్రామస్తులు కత్తెర సురేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి -మంగళగిరి:వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షణకు మొదటి ప్రాధాన్యతగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటిస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహమ్మద్‌ఖాన్ సుచించారు. గురువారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటిస్ కమిషన్ కార్యలయంలో ఆయన వైస్ చైర్మన్ డాక్టర్ జాషువ డానియేల్ , ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బొర్డు ప్రత్యేకాధికారి షెక్ షిరీన్ బేగంను ఘనంగా సత్కరించారు. షిరీన్ లాంటి మచ్చలేని ఐపిఎస్ అదికారిని ఫ్రభుత్వం నియమించటం హర్షణీయమన్నారు. షిరీన్ తమదైన శైలిలో వక్ఫ్‌బొర్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారని డాక్టరు ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ వెల్లడించారు.

సగరులకు నామినేట్ పోస్టుల్లో ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి -మంగళగిరి

సగరులకు నామినేట్ పోస్టులలో ప్రాధాన్యతని ఇవ్వాలని, బిసిడి నుంచి బిసిఎ మార్చి ప్రభుత్వం ఆదుకోవాలని భగీరథ సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక భగీరథ సేవా ట్రస్ట్ కార్యాలయంలో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సగరులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారని, చట్ట సభలకు పోటీ చేసే ఆర్థిక స్తోమత లేదని, అధికార పార్టీలు సగరులకు నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరి నగరంలో కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించి, సుమారు రూ.70 లక్షలు నిధులు మంజూరు చేయించి నిర్మించడం అభినందనీయమన్నారు. కె.శివసత్య నారాయణ, ఎన్.ప్రసాద్, జె.ఏడుకొండలు, కె. శ్రీను, కె.గోపిబాబు, ఎన్.మహేష్, జి.వీరరాఘవులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈడి ఆదాం సాహేబ్

ప్రతిభగల సిబ్బందికి ప్రోత్సహాకాలు అందజేత

ప్రజాశక్తి-తెనాలి: అర్‌టిసిలో ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రోత్సహాకాలు అందజేశారు. గురువారం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ ఆదంసాహెబ్, గుంటూరు రీజినల్ మేనేజర్ జి.విజయగీత బృందం డిపోను పరిశీలించి గ్యారేజిలో సమావేశం నిర్వహించారు. డిపోమేనేజర్ రాజశేఖర్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈడి ఆదం సాహెబ్ డిపో ఆదాయం, యాక్సిడెంట్స్, కమర్షియల్ కార్గో ఆదాయంపై సిబ్బందితో సమీక్షించారు. అలాగే అత్యధిక మైలేజ్ సాధించిన డ్రైవర్లతో మాట్లాడారు. మైలేజ్ సాధించేందుకు, యాక్సిడెంట్ రహిత ప్రయాణానికి వారు పాటిస్తున్న విధానాలను సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రోత్సాహకాలను అందించారు. రీజినల్ మేనేజర్ విజయగీత సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమావేశంలో మెకానికల్ ఇన్‌చార్జి అభిరామ్ నాయక్, ట్రాఫిక్ ఇన్‌చార్జి ఔజె ప్రసాదరావు, డిపో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీరు సరఫరా

ప్రజాశక్తి-తాడేపల్లి: పట్టణంలో రెండు రోజుల నుంచి మంచినీటి పైపులైన్ నీటి సరఫరా ఓ కొలిక్కి వచ్చింది. మధ్యాహ్ననికి మరమ్మతులు పూర్తి చేసి బోసుబొమ్మ సెంటర్, ఒకటో వార్డు ప్రాంతాలకు నీటి సరఫరా అందించారు. అయితే రెండు రోజుల నుంచి నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో టిడిపి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఆయా పరిధిలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారు. కొత్తూరు ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి ఆర్‌ఎంఎస్ కాలనీ వరకు మెయిన్‌లైన్ వాటర్ పైపులైన్ పనులు జరుగుతున్నాయి. దీంతో అనేక చోట్ల తాగునీటి సరఫరా అంతరాయం కలుగుతుంది. ఈ పనులు పూర్తి కావడానికి మరో 20 రోజులు పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు

ఘనంగా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లాలోనే పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల ఏర్పాటుకు నాలుగు ఎకరాల తన సొంత భూమిని విరాళంగా ఇచ్చిన దాసరి నారాయణరావును అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు ఘనంగా పుష్పగుచ్చాలు శాలువాలతో సన్మానించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంస పత్రాలు అందించారు.

ఆంధ్రరత్న పంపింగ్ స్కీం ఛానల్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ఛానల్‌లో గురువారం నగర పాలక సంస్థ అధికారలు, ఇరిగేషన్ అధికారులతో జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు పనులు ప్రారంభించారు. గత కొంతకాలంగా పచ్చని పంట పొలాలకు నీరందించే ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ఛానల్ వ్యర్థాలతోనూ, మురుగునీరుతో నిండిపోయి ఉండడంతో సాగునీరు పారుదల లేక నిరుపయోగంగా మారిపోయింది. ఇటీవల సిపిఎం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పంటకాలను పరిశీలించారు. ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను, సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇరిగేషన్, నగర పాలక సంస్థ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పనులు చేపట్టాలని తెలిపారు. కాలువకు ఇరువైపులా 70 నుండి 100 మీటర్ల వెడల్పు కుడి, ఎడమ బండ్‌లను పరిశీలించారు. సుమారు 4000 ఎకరాలకు పంట నీరు అందిస్తున్న ఈ పంట కాలువలో తాడేపల్లి, కుంచనపల్లి, ప్రాతూరు గ్రామాలలో ఉన్న బహుళ అంతస్తుల భవనాల నుండి వస్తున్న మురుగునీరు పంట కాలవలో కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాల కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ ప్రసాద్, ఏఈ వనిత, ఎంటిఎంసి డి ఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, సర్వేయర్లు పాల్గొన్నారు.

కాలువలను పరిశీలిస్తున్న అధికారులు

రంగమణి కు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కళాకారిణి రంగమణికి ఎన్‌టిఆర్ సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో గురువారం ఎన్‌టిఆర్ నటించిన నిలువుదోపిడి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. ఇందులో భాగంగా రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో ప్రముఖ కళాకారిణి, హరికథ బాగవతారిణి, పరాంకుశం రంగమణి ను టిడిపి మహిళా నాయకులు జొన్నకూటి సుధా మాధవి, పోకూరి కమల, దేవరపల్లి భవాని, లక్ష్మీ జ్యోతిలు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, కె ఉపేంద్ర, ఎం వెంకట్, ఎన్ శ్రీనివాస్, వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

నూతన పాలక మండలి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నూతన పాలకమండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొని మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ పరిధిలోని రైతాంగానికి మేలు చేసేలా నూతన పాలకమండలి సభ్యులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. యార్డులో ధాన్యం నిలువలు రవాణా, ఆసీలు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించారు. అభివృద్ధి తీర్మానాలతోపాటు వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

'వచ్చే ఎన్నికల్లో తాడికొండలో టిడిపిదే విజయం'

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు గురువారం గుండి మెడ గ్రామం నుండి 30 కార్లలో బయలుదేరి మేడికొండూరు మండలం, గుండ్లపాలెంలో జరగనున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు తరలి వెళ్లారు. టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ టిడిపి జెండాను ఊపి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తాడికొండ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురుతుందని అన్నారు. టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంటూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి పఠాన్ ఖాసింఖాన్, గుండిమెడ గ్రామ టిడిపి అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, కొలనుకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కె. రంగారావు, ఆర్. కిరణ్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థినులకు చంద్రబాబు అభినందన

నీలోఫర్, రీనాకు రూ.10వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - సత్తెనపల్లిరూరల్

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన ఇద్దరు పేద మైనార్టీ విద్యార్థులను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. బుధవారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో పఠాన్ నీలోఫర్ 983, జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో షేక్ రీనా 463 మార్కులు సాధించినందుకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున చంద్రబాబు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. నీలోఫర్ తండ్రి పంక్చర్ దుకాణంలో పని చేస్తుండగా, రీనా తండ్రి భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నారని తెలుసుకుని పేద కుటుంబాలకు చెందినప్పటికీ చదువులో ప్రతిభ చూపినందుకు సంతోషం వ్యక్తం చేశారు. వారిని అబినందించారు. మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు, కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

చంద్రబాబు నుండి నగదు బహుమతి అందుకుంటున్న నీలోఫర్, రీనా

ఇంటర్‌లో హిందూ కాలేజీకి ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో స్థానిక మార్కెట్ సెంటర్ లోని హిందూ కాలేజి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చారని కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సిహెచ్. రామ కృష్ణమూర్తి తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన సీనియర్, జూనియర్ ఇంటర్ విద్యార్థులను రామకృష్ణమూర్తి, ఇంటర్ ఇన్‌ఛార్జి డాక్టర్ మంజుశ్రీ, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ అభినందించారు. సీనియర్ ఎంపిసిలో జి.జయదీప్ 979, బైపిసిలో పి.లావణ్య 959, జూనియర్ ఎంపిసిలో వై.శ్రీగౌరీ 459, బైపిసిలో షేక్.నసీమా 412, ఎంఇసిలో డి.దిలీప్ 455, సిఇసిలో సిహెచ్.కె.వి.భరద్వాజ 460 మార్కులు సాధించారన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కాలేజి సెక్రెటరీ తదితరులు

కిట్స్‌లో ఐఓటిపై హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి)పై రెండ్రోజులపాటు నిర్వహించిన 36 గంటల హ్యాకథాన్ ముగిసింది. ఇందులో పాల్గొన్న సిఎస్ఇ 3వ సంవత్సరం విద్యార్థులకు బూట్ క్యాంప్ ద్వారా సాంకేతిక విషయాలు బోధించారు. అలాగే ఐడియాథాన్‌లో ఈ సాంకేతికత ద్వారా సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు అభివృద్ధి చేసే విధానాన్ని తెలియజేశారు. ఐఓటి ఉపయోగించి 40 ఆవిష్కరణలకు ప్రోటోటైప్ అభివృద్ధి చేశారు. 5 ఉత్తమ ఆవిష్కరణలకు బహుమతులు అందజేశారు. కాలేజి చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్ ఈ ఆవిష్కరణలను సమాజానికి ఉపయోగపడే ప్రొడక్ట్‌లుగా అభివృద్ధి చేయటానికి అవసరమైన అన్ని వసతులను, ఆర్థిక సహకారం అందించటానికి ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు సుప్రజా టెక్నాలజీస్ ఫౌండర్ అండ్ సిఇఒ సంతోష్ చలువాది, ట్రెల్‌బోర్గ్ సీలింగ్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, ఐఓటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనలిస్ట్ షేక్.రబ్బానీభాషా విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ కె.హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక కొత్తపేటలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ సాధించినట్లు కరస్పాండెంట్ బొడ్డపాటి లింగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్.కె. జహీన 464, జె కావ్య 464 మార్కులు సాధించి స్టేట్ మూడవ ర్యాంకు సాధించారని తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంలో పి శ్రీపతి 433 మార్కులు సాధించి స్టేట్ నాలుగవ ర్యాంకు, ఎస్.కె మన్సూర్ 429, ఇంటర్ సీఈసీలో ఎం. తిరుపతిరావు 470 మార్కులతో టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. సీనియర్ ఎంపీసీ విభాగంలో జి. మల్లేశ్వరి 985లతో టౌన్ ఫస్ట్, ఏ. అనూష 984 మార్కులు సాధించి టౌన్ సెకండ్ గా నిలిచారు. రమ్యశ్రీ 982 మార్కులు సాధించి పట్టణంలో మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. సీనియర్ బైపిసి విభాగంలో వి మల్లికార్జున నాయక్ 965 మార్కులు సాధించాడు. సీనియర్ సిఇసి విభాగంలో బి శివాజీ 947 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. కే పావని 900 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కే సాయికుమార్, బి మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ ఎంవి. ఆంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

త్వరలో గాంధీ పార్కు ప్రారంభం

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

త్వరలో ప్రారంభానికి గాంధీ పార్క్‌ని సిద్ధం చేయాలని, పెండింగ్ పనులు రెండ్రోజుల్లో పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ గాంధీ పార్క్ పనులను తనిఖీ చేసి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. గాంధీపార్క్‌ను మరి కొద్ది రోజుల్లోనే నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని, అందుకు తగిన విధంగా షిఫ్ట్‌ల వారిగా కార్మికులను నియమించి, పనులు రెండు రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కి స్పష్టం చేశారు. పార్క్ ప్రధాన కాంపౌండ్ వాల్‌కు అందమైన పెయింటింగ్‌లు చేయాలని, పార్కింగ్ పనులను కూడా వెంటనే చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెద్ద చెట్లకు ట్రీ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిఈఈని ఆదేశించారు. పార్క్ పరిసరాల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని టిపిఎస్‌ని ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపం జరిగితే సంబందిత కాంట్రాక్టరే భాద్యత వహించాలన్నారు. పర్యటనలో ఈ.ఈ.లు కోటేశ్వరరావు, కొండారెడ్డి, డి.ఈ.ఈ.లు శ్రీనివాసరెడ్డి, కల్యాణరావు, ఏడిహెచ్ రామారావు, ఏ.ఈ.లు రాంబాబు, సునీల్ కుమార్, రవి కిరణ్, టిపిఎస్ రసూల్ పాల్గొన్నారు.

పార్కులో పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ఎంపిసి విభాగంలో రాష్ట్ర స్థాయిలో టాప్ మార్కులు సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. గత 18 సంవత్సరాలుగా ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్, అత్యధిక ఉత్తీర్ణతతో శ్రీమేధ విజయభేరి మోగించిందన్నారు. ప్రస్తుత జూనియర్ ఎంపిసిలో 500 మార్కులకు బి.ఎన్. సాయిధీరజ్ 493, బి.రాహుల్ 485, ఎస్.కిషోర్ 483, షేక్.షాహినా 481, టి.వెంకట సేతుశివ 481, పి.మధురవర్షిణి 480, సిఈసి విభాగంలో జైన్ డాలీ 485 మార్కులతో శ్రీమేధ విద్యార్థులు అగ్రభాగాన నిలిచారన్నారు. సీనియర్ ఎంపిసిలో టి.వరలక్ష్మి 980, అన్నా సాయివెంకట ధీరజ్ 979, షేక్.ఇర్ఫాన్ 974, ఎస్.లక్ష్మణ 973, యం.మోక్షిత 972, సిఇసిలో షేక్.కరిముల్లా 936 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు.

టి.వరలక్ష్మి, బి.ఎన్ సాయి ధీరజ్‌లను అభినందిస్తున్న అన్నా నందకిషోర్

విద్యార్థినులను అభినందిస్తున్న డైరెక్టర్లు

ఇంటర్ ఫలితాల్లో అభ్యుదయ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు : ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన అభ్యుదయ మహిళా జూనియర్ కాలేజి విద్యార్థులను కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె ప్రసాద్, బి.రోహిణిదేవి, అధ్యాపకులు గురువారం కళాశాల ప్రాంగణంలో అభినందించారు.

డిగ్రీ కాలేజిలో నూతన కోర్సులు ప్రారంభం..

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజిలో కొత్త డిగ్రీ సిలబస్‌కు అనుగుణంగా ఆడియో విజువల్ ప్రొడక్షన్ స్టూడియోను కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈకోర్సు ద్వారా విఎఫ్ఎక్స్, యాప్ డిజైనింగ్, క్రియేటింగ్ యూట్యూబ్, లైన్ ఇంటిగ్రేషన్, 3డి యానిమేషన్ అందుబాటులోకి రానున్నాయన్నారు. కార్యక్రమంలో ఇఆర్‌పి ఫ్యాకల్టీ ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మలినేని విద్యార్థినులకు ఎల్అండ్‌టిలో ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు 22 మంది ప్రముఖ బహుళజాతి సంస్థ ఎల్అండ్‌టిలో రూ.4లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థినులను కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్ డాక్టర్ కె.శ్వేత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసకుమార్, డీన్‌లు డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, ప్రొఫెసర్ జంపని కిషోర్‌బు తదితరులు అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, డైరెక్టర్ తదితరులు

వినూత్న విద్యాబోధనలో ప్రజ్ఞా అగ్రస్థానం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాబోధనలో కొత్త ఒరవడిని ప్రవేశపెట్టి, విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దవచ్చునని ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో ఏరోడేక్స్ ఐఐటి ఫౌండేషన్ సంస్థ 6,7,8 తరగతులకు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌లో ఐదు నెలలు శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి చక్రనాగ్ మాట్లాడుతూ సాంప్రదాయ విద్యా బోధనలకు విభిన్నంగా నూతన శాస్త్రీయ విద్యా విధానం ద్వారా గ్లోబల్ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రజ్ఞ పాఠశాల నిరంతరం కృషి చేస్తున్నదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న నాయుడు చక్రనాగ్ తదితరులు

శ్రీపూజితాలో ఘనంగా కిండర్‌గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత పబ్లిక్ స్కూల్లో గురువారం కిండర్‌గార్డెన్ గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. యుకెజి చిన్నారులు తమ కిండర్‌గార్డెన్ పూర్తి చేసుకొని రెగ్యులర్ కరిక్యులమ్‌లోకి ప్రవేశించే సందర్భంగా వారికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో అమూల్యమైనదని, ప్రతి బాలుడిని సరైన మార్గంలో నడిపించటం, దిశా నిర్దేశం చేయటం తల్లి దండ్రుల ఉపాధ్యాయుల సమిష్టి బాధ్యత అని తెలిపారు. చిన్నారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చెప్పిన రైమ్స్, స్టోరీలు అలరించాయి.

చిన్నారులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు